# మూడు ప్రపంచాలు

# మొదటి ప్రపంచం



పరిశుద్ధ గ్రంథం యొక్క ప్రాథమిక సత్యాలు

పాఠం -- 2A

# మూడు ప్రపంచాలు

# మొదటి ప్రపంచం

ప్రియమైన వారులారా! ఈ రోజు మనం మొదటి ప్రపంచం గురించి ధ్యానించబోయే ముందు,

- ✓ఎన్ని లోకాలు/ ప్రపంచాలు ఉన్నాయి?
- ✓ఈ మొదటి ప్రపంచం ఎవరి కింద ఉండేది? ఇందులో ఏ సంఘటనలు జరిగాయి?
- ✓దేవునికి, మనిషిని సృష్టించడం యొక్క ఉద్దేశ్యం ఏమిటి?
- ✓దేవుడు మొదటి ప్రపంచాన్ని ఎందుకు నాశనం చేశాడు?
- ✓దేవునికి మానవాళి కోసం ఏదైనా ప్రణాళిక ఉందా?

అనే మరెన్నో ప్రశ్నలకు సమాధానం ను మరియు ఆదికాండము 1 నుండి 8 అధ్యాయాలలోని సంఘటనలను ధ్యానించి వాటిని అధ్యయనం చేద్దాం.

### యోహాను 8 : 32

**అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా**

పరిశుద్ధ గ్రంధంలోని సత్యమే మనల్ని స్వతంత్రులనుగా చేయును, దేనినుండి అని అంటే ఈ ప్రపంచంలోని అసత్యం నుండి.

## ఎన్ని లోకాలు/ ప్రపంచాలు ఉన్నాయి?

### 2 పేతురు 3 : 5 – 7, 13

**5 ఏలయనగా పూర్వము నుండి ఆకాశముండెననియు, నీళ్లలో నుండియు**

**నీళ్ల వలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యమువలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకముగా మరతురు.**
**6 ఆ నీళ్ల వలన అప్పుడున్న లోకము నీటి వరదలో మునిగి నశించెను.**
**7 అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినము వరకు అగ్ని కొరకు నిలువచేయబడినవై, అదే వాక్యమువలన భద్రము చేయబడియున్నవి.**
**13 అయినను మనమాయన వాగ్దానమును బట్టి క్రొత్త ఆకాశముల కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము; వాటియందు నీతి నివసించును.**

మన అపొస్తలుడైన పేతురు తన పుస్తకంలో మూడు ప్రపంచాల గురించి రాశాడు. నిజానికి ఒక్కటే ప్రపంచం. కాలాన్ని ఆధారంగా చదువుకోవడానికి చూసినప్పుడు, అర్థం చేసుకోవడానికి మూడు భాగాలుగా విభజించబడినట్లు లేఖనాల నుండి చూడగలము.

మొదటి ప్రపంచం నీటి వలన ఏర్పడింది మరియు అదే నీటి ద్వారా నాశనమైనది అనే విషయం ప్రజలకు తెలియదు. ఈ మొదటి ప్రపంచం అనేది ఆదాము నుండి జలప్రళయం వరకు అంటే నోవాహు 600 సంవత్సరాలు వరకు అని చూడగలము. మనం తదుపరి ప్రపంచాన్ని చూసినప్పుడు, అతను ఇప్పుడున్న ప్రపంచాన్ని గురించి వ్రాసాడు. ప్రస్తుత/రెండవ ప్రపంచం జలప్రళయం తర్వాత నుండి నేటి వరకు ఉంది. ఆ తదుపరి ప్రపంచం అయిన మూడవ ప్రపంచం లో కొత్త ఆకాశం మరియు కొత్త భూమి ఉంటుందని మరియు అందులో నీతి నివసించునని మనం చూస్తున్నాము.

ప్రియమైన వారులారా, మనం దీనిని చూసినప్పుడు, కొత్త ఆకాశం మరియు కొత్త భూమి అనేవి ఉండదు. ఆయన మొదటి ప్రపంచం గురించి

చెప్పినప్పుడు, ఆ సమయంలో ఉన్న ప్రపంచం వరదల వల్ల నాశనమైందని చెప్పారు అంటే ప్రపంచం నాశనం కాలేదు కానీ అందులోని మనుషులు, పశువులు, ఇతరత్రా నాశనమయ్యాయి. అలాగే, ఇప్పుడు ఉన్న ప్రపంచం, భూమి మరియు ఆకాశం అగ్ని కోసం నిలువచేయబడిందని చెప్పారు. మనం దాని గురించి అక్షరాలా ఆలోచిస్తే, ఎవరైనా అగ్నితో ఆకాశాన్ని లేదా భూమిని నాశనం చేయగలరా? ఖచ్చితంగా కాదు. అగ్ని అనేది దేవుని న్యాయ తీర్పు కి సూచన. దీని తరువాత, మూడవ ప్రపంచం, కొత్త ఆకాశం మరియు కొత్త భూమి గా దేవుడు ఏర్పాటు చేయబోతున్నాడు. దేవుడు రెండవ ప్రపంచంలో ఆకాశాన్ని మరియు భూమిని నాశనం చేయబోతున్నాడు అంటే ఆకాశంలో మరియు భూమిలో ఉన్నవి దేవుడు ఇష్టపడడు మరియు నచ్చనివిగా ఉన్నవి. కాబట్టి, దేవుడు కొత్తగా ఏర్పాటు చేయబోతున్నాడు.

మనం ఒక వచనము చదివినప్పుడు, ఆ వచనము ఏ యుగానికి చెందినదో మనం అర్థం చేసుకోవాలి. ఇది మొదటి ప్రపంచానికి సంబంధించిన వచనమా? లేదా ఇది రెండవ ప్రపంచానికి సంబంధించిన వచనమా? లేదా మూడవ ప్రపంచానికి సంబంధించిన వచనమా? ఈ మూడు ప్రపంచాలను అర్థం చేసుకోవడానికి, ఈ పాఠాన్ని మనం చూడబోతున్నాము.

ఈ మూడు ప్రపంచాలలోనూ దేవుని దైవిక ప్రణాళిక ఉంది. మీరు ఈ మూడు ప్రపంచాలను చూస్తే, ఈ భూమిపై దేవుని దైవిక ప్రణాళికను మనం సులభంగా అర్థం చేసుకోవచ్చు.

## మొదటి ప్రపంచం ఎన్ని వేల సంవత్సరాలు?

పరిశుద్ధ గ్రంథం లో ఆదాము నుండి జలప్రళయం వరకు ఖచ్చితం గా

1656 సంవత్సరాలు. దీన్ని రానున్న పాఠంలో వివరంగా చూస్తాము. ఈ మొదటి ప్రపంచం నీళ్ళ వలన మునిగి నాశనం అయింది అని చూడగలము. దేవుడు ఎంతో నీతి, ప్రేమ, కృప కలిగినవాడు, మరి ఆయన ఎందుకు నోవహు సమయములో జలప్రళయంను అనుమతించాడు? ఒక్క 8 మంది, కొన్ని జంతు, పక్షులు (చెప్పబడిన ప్రకారం) తప్ప అందర్నీ నాశనం చేశాడు అందులో, ఎందుకు? తన రూపాన్ని బట్టి సృష్టించబడిన మనిషిని ఎందుకు నాశనం చేశాడు? సృష్టించింది ఆయనే, నాశనం చేసింది ఆయనే, కారణం ఏమిటి? మనకు తెలిసిన సమాధానం అక్రమం పెరిగి పోవడం వలన నాశనం చేశాడని చెప్పవచ్చు, అలా అయితే, ఇప్పుడు అక్రమం దానికన్నా మరి దారుణంగా ఉంది, కాబట్టే కారణం మరేదో ఉంది? చూద్దాం రండి. మనం మొదట చేయబోయే పని ఏమిటంటే, ఈ ప్రపంచం లేదా ఈ భూమి యొక్క సృష్టి గురించి మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది.

## భూమి ఎలా సృష్టించబడింది?

### ఆదికాండం 1 : 1

**ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.**

In the beginning God created the heavens and the earth

ఇందులో దేవుడు భూమిని సృష్టించాడని మనం చూస్తున్నాము. ఈ ప్రపంచంలో అనేక పుస్తకాలు మరియు వేదాలు ఉన్ననూ, ఒక్క ఈ పరిశుద్ధ గ్రంథంలో తప్ప మరెందులోనూ భూమిని సృష్టించడం గురించి ఉండదు.

సైన్స్ చూస్తే (**బిగ్ బ్యాంగ్ థియరి ప్రకారం**), ఈ విశ్వం మొత్తం ఒక చిన్న పదార్థం నుండి కలిగిందని, క్రమంగా అందులో సూర్యుడు దుమ్ము మరియు వాయువులతో కలిసి ఆకృతి గా ఏర్పడిన తర్వాత మిగిలిన దుమ్ము మరియు వాయువులతో సూర్యుని చుట్టూ వలయంగా

ఉన్నప్పుడు, అక్కడి పదార్థాలు ఒకదానితో ఒకటి ఢీ కొట్టుకోవటం మరియు కలిసిపోవటం, తద్వారా భూమి ఏర్పడి, దాని గురుత్వాకర్షణ ద్వారా ఇంకా అనేక పదార్థాలను దానిలోకి లాగటం, తద్వారా తగినంత బరువుతో తన కక్ష్య లో తిరగటం, ఈ ప్రారంభ భూమి వేడిగా మరియు కరిగిపోయిన రీతిగా ఉన్నది, కాలక్రమేణా అది చల్లబడుతూ, భూమి పొరలుగా మరియు సముద్రాలు ఏర్పడి, గట్టిగా, గుండ్రంగా తయారైందని చూడగలము. నిజానికి పరిశుద్ధ గ్రంథం కూడా అదే విషయాలు చెబుతుంది. కాబట్టి పరిశుద్ధ గ్రంధం చెబుతున్న రీతిగానే, సైన్స్ చెప్పడం చాలా చోట్ల చూస్తుంటాము.

### ఆదికాండం 1 : 2

**2 భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను; చీకటి అగాధ జలము పైన కమ్మియుండెను; దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను.**

అంటే భూమి రూపం లేకుండా ఉండేది. రూపం లేకుంటే అది బిగ్ బ్యాంగ్ సిద్ధాంతంతో సరిపోలుతుంది. కాబట్టి ఇక్కడ ఏమీ క్రమంలో లేదు. కాబట్టి, క్రమం మరియు రూపం లేనప్పుడు, దీనిని సరిగా చేసి, **యెషయా 45:18** లో "ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు; ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను నిరాకారముగానుండునట్లు ఆయన దాని సృజింపలేదు నివాసస్థలమగునట్లుగా దాని సృజించెను..." చెప్పినట్లు, దేవుడు మానవుని సృష్టి కోసం భూమిని సృష్టించాడని చూడగలము. నేటి ప్రపంచంలో, మనిషి రాకెట్లు తీసుకొని మనుగడ కోసం ఎక్కడెక్కడో ప్రయత్నిస్తున్నారు. కానీ బైబిల్ చాలా స్పష్టంగా మానవ సృష్టి కోసం భూమిని దేవుడు సృష్టించాడని చెబుతుంది. కాబట్టి, మనిషి యొక్క సృష్టి కోసం, మనుగడ కోసం భూమి సృష్టించబడిందని మనం చూస్తాము.

## భూమిని రూపం లేకుండా సృష్టించి, మరేం చేశాడు దేవుడు?

**ఆదికాండము 1:3** లో దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెంటనే వెలుగు కలిగెను, కానీ మనకు తెలుసు, పగలు సూర్యుని నుండి మరియు రాత్రి చంద్రుని నుండి కాంతిని పొందుతామని. కానీ, **ఆదికాండము 1:14** లో సూర్యచంద్రులు నాలుగవ రోజున సృష్టించబడ్డారని మనము చూడగలము. కానీ మొదటి రోజునే దేవుడు వెలుగు ఉండాలని చెప్పాడు. తర్వాత ఏమి జరిగిందో చూద్దాం.

### ఆదికాండం 1 : 6

### మరియు దేవుడు జలముల మధ్య నొక విశాలము కలిగి ఆ జలములను ఈ జలములను వేరుపరచును గాకని పలికెను.

దేవుడు 2 వ రోజు ఏమి చేసాడో **ఆదికాండము 1:6** చెబుతుంది, నీటి మధ్యలో ఒక విశాలం ఉండునట్లు మరియు అది ఆ నీటిని (వాతావరణము లో) నుండి ఈ నీటిని (భూమి మీద) వేరు చేయబడునట్లుగా చేయటము, అంటే భూమి చుట్టూ నీటి వలయం (water canopy) ను **ఏర్పరచడం**, భూమి నిరాకారముగా, శూన్యముగా దుమ్ము, వాయువులతో కలిసి ఉన్నప్పుడు. మన ఇంటి మేడని నీటితో నింపితే ఎలా ఉంటుంది? చాలా చల్లగా ఉంటుంది. మరి అప్పుడు భూమి ఎలా ఉండి ఉండవచ్చునో ఆలోచించగలరు.

దేవుడు సృష్టించిన అన్ని రోజులు మంచిదని చూచాడు, కానీ ఈ రెండో రోజు (ఆకాశంలో భూమి చుట్టూ నీటి వలయం ను, ఆకాశం క్రింద భూమి మీద నీటిని ఏర్పరచడం) ను మాత్రం అలా దేవుడు ఖచ్చితంగా చూడలేదు మనం పరిశుద్ధ గ్రంధంలో చూడగలము, ఎందుకు చెప్పలేదు? అనే బదులు కూడా ఈ పాఠంలోనే మనం చూడగలము.

ఈ పరిస్థితిలో, అతని సృష్టి ప్రారంభమైంది – గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమి మీద తమ తమ జాతి ప్రకారము మొలిపించెను, అతని సృష్టి యొక్క అందం చూడండి. ఒక పువ్వు తీసుకుంటే అందులో ఎన్ని విధాలుగా ఉన్నాయి. దేవుడు మానవుల ప్రయోజనాల కోసం వీటిని సృష్టించాడు. అంతే కాదు ఆకాశంలో కూడా మనకు ఎన్నో నక్షత్రాలు కనిపిస్తాయి. అతను అనేక విషయాలను సృష్టించాడు. అతని సృష్టి, అది మన ఊహకు మించినది.

## ఎందుకు లెక్కలేనన్ని నక్షత్రాలను సృష్టించాడు?

దీనిని మనం కీర్తనల పుస్తకంలో చూడాలి. మనం 19వ కీర్తన 1, 2 వచనాలను చూద్దాం.

### కీర్తనలు 19 : 1, 2

**1 ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురపరచుచున్నది.**

**2 పగటికి పగలు బోధచేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది.**

ఆకాశాలు దేవుని మహిమను వెల్లడిస్తుంది. మొత్తం విశ్వంలో, అనేక గెలాక్సీలు ఉన్నాయి. పాలపుంత అనే గెలాక్సీ ఉంది. ఆ గెలాక్సీలో సూర్య కుటుంబం అనే కుటుంబం ఉంది. ఆ సూర్య కుటుంబంలో భూమి అనే గ్రహం ఉంది. ఈ భూమిలో భగవంతుని మహిమను మనం చూడవచ్చు. అతని సృష్టిని మనం చూస్తున్నాము.

**మొదటి రోజు** కాంతిని, **రెండవ రోజు** జలములను వేరు చేయటం, **మూడవ రోజు** ఎండిన నేలను, చెట్లను, **నాల్గవ రోజు** సూర్యచంద్రులను, నక్షత్రాలను, **ఐదవ రోజు** నీటిలో అనేక పక్షులను మరియు కీటకాలను,

**ఆరవ రోజు** అనేక జంతువులు మరియు ముఖ్యంగా, చివరిగా, మానవుడైన ఆదామును సృష్టించాడు.

## సూర్యచంద్రులు సృష్టించబడింది మొదటి రోజునా లేక నాల్గవ రోజునా?

మనం చూసిన విషయం ఏమిటంటే, భూమి ఏర్పడినప్పుడు, దుమ్ము మరియు వాయువులు వాతావరణంలో చెల్లాచెదురుగా ఉన్నాయి మరియు భూమి చుట్టూ నీటి వలయం కూడా ఉంది. ఆయన **మొదట రోజున సూర్యచంద్రులను సృష్టించినప్పటికీ, సూర్యచంద్రుల ప్రత్యక్ష కాంతి భూమికి చేరలేదు.** సాయంత్రం మరియు పగలు కలిసి ఒక రోజుగా చూస్తున్నాము. అంటే దేవుడు వీటన్నిటినీ ఒక్కరోజులో సృష్టించాడు అని మనం అనుకోకూడదు. అందులోనే మరో ప్రశ్న కూడా ఉంది. సాయంత్రం ఏ సమయంలో ప్రారంభమవుతుంది? ఇది సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుందని మరియు తెల్లవారుజాము ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతుందని అనుకోవచ్చా అంటే దానికి సమాధానం చెప్పలేము. మనం అలా తీసుకోకూడదు. దేవుడు మొత్తం ఒక రోజు గురించి మాట్లాడుతున్నాడు. ఒక్కరోజులో వీటన్నింటిని సృష్టించగలడా అని అడిగితే దేవుడు సృష్టించగలడు కానీ ఖచ్చితంగా ఏ మాయ చేయడు. అతను నిర్దిష్ట సమయం తీసుకున్నాడు. వాక్యానుసారంగా, ఒక రోజు తండ్రికి, మనకు 7000 సంవత్సరాలతో సమానం. ఎందుకంటే, దేవుడు ప్రతిదీ క్రమంగా సృష్టిస్తున్నాడు.

ఉదాహరణకు, ఒక సహోదరికి ఒక బిడ్డ పుట్టిందని అనుకుందాం, మరుసటి రోజు నే ఆ పాప 30 ఏళ్ల యవ్వనంతో నిలబడితే. ఇది ఎలా ఉంటుంది, ఆలోచించగలమా? లేదు, దేవుడు అలాంటిదేమీ చేయడు.

**దేవుడు ఈ సృష్టిని క్రమంగా, సైన్స్ నుండి మనం నేర్చుకోగల విషయాల ప్రకారం, మనము అర్థం చేసుకోవడానికి, అర్థం చేసుకునే రీతిగా ఇవన్నిటిని ఒక నిర్దిష్ట కాలంలో సృష్టించాడని గమనించగలము.**

ఆయన మొదటి రోజు సూర్యచంద్రులను సృష్టించినా, కిరణాలు నేరుగా సరి చేయబడని భూమిపైకి రావటానికి ఒక నిర్దిష్ట కాలం పడింది. ఇది 4 రోజుల వ్యవధి. అందుకే, భూమిని పాలించడానికి మరియు భూమి మీద వెలుగు ఇవ్వటానికి సూర్యచంద్రులను నియమించాడు అంటే ఇప్పటికే మొదటి రోజున సృష్టించబడి ఉన్న వాటిని నాలుగవ రోజున నియమించడాని అర్థం. అదే, సరి చేయబడిన ప్రస్తుత భూమికి సూర్యుని కాంతి చేరటానికి దాదాపు 8 ని.ల సమయం పడుతోంది.

ఆరవ రోజు అనేక జంతువులు మరియు ముఖ్యంగా, చివరిగా, మానవుడైన ఆదామును సృష్టించాడు.

## మొదటి మనిషి ఎలా సృష్టించబడ్డాడు?

**ఆదికాండం 1 : 26**

**26 మరియు దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము;...**

**27 దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురు షునిగాను వారిని సృజించెను.**

దేవుడు మనిషిని తనకు ప్రతిరూపంగా ఉండేట్లు, తన స్వరూపంలో మరియు పోలికగా మనిషిని సృష్టించాడని చూడగలము అంటే దేవుని యొక్క అన్ని లక్షణాలలతో సృష్టించాడని అర్థం, దయగలవానిగా మరియు

ఏమి చేయాలో లేదా చేయకూడదో స్వయంగా నిర్ణయించుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నాడు. దేవుడు ఈ మనిషి కోసం ఒక ప్రణాళికను రూపొందించాడు; ఈ ప్రణాళికలన్నింటినీ రహస్యంగా ఉంచాడు; ఇది దేవుని దైవిక ప్రణాళిక. ఈ ప్రపంచం ఈ ప్రణాళిక ప్రకారం నడుస్తోంది.

## దేవుని దైవిక ప్రణాళిక ఏమిటి?

**యెషయా 14 : 24 – 27**

**24 సైన్యములకధిపతియగు యెహోవా ప్రమాణ పూర్వకముగా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నేను ఉద్దేశించినట్లు నిశ్చయముగా జరుగును నేను యోచించినట్లు స్థిరపడును.**
**25 నా దేశములో అష్షూరును సంహరించెదను నా పర్వతముల మీద వాని నలుగద్రొక్కెదను వాని కాడి నా జనుల మీద నుండి తొలగిపోవును వాని భారము వారి భుజము మీద నుండి తొలగింపబడును.**
**26 సర్వలోకమును గూర్చి నేను చేసిన ఆలోచన ఇదే జనములందరి మీద చాపబడిన బాహువు ఇదే.**
**27 సైన్యములకధిపతియగు యెహోవా దాని నియమించి యున్నాడు రద్దుపరచగలవాడెవడు? బాహువు చాచిన వాడు ఆయనే దాని త్రిప్పగలవాడెవడు?**

దేవుడు ప్రపంచాన్ని సృష్టించే ముందు తన ప్రణాళికలన్నింటినీ తన మనసులో ఉంచుకున్నాడు మరియు వాటి కోసం ఆయన ఒక సమయాన్ని నిర్ణయించాడు. ఆ కాలపరిమితి ప్రకారం, ఆయన ప్రతిదీ క్రమపద్ధతిలో పూర్తి చేస్తాడు. ఆయన తన దైవిక ప్రణాళికలో మనిషి కోసం కూడా ఒక ప్రణాళికను కలిగి ఉన్నాడు. అంటే, ఆయన తన రాజ్యంలో అష్షూరీయుడైన సాతాను చేతుల నుండి మరియు వానికి బానిసలుగా ఉన్న మానవాళికి విమోచనను

ఇస్తాడు. ఇదే ప్రజలందరి కోసం దేవుని ప్రణాళిక. అలాంటి ప్రణాళికకు వ్యతిరేకంగా ఎవరూ ఏమీ చేయలేరు. ఇదంతా ఆయన ఉద్దేశించినట్లే జరుగుతుంది. ఎవరూ ఆయన చేతిని తిప్పికొట్టలేరు. ఇదే దేవుని దైవీక ప్రణాళిక.

## దేవుడు మనిషిని సృష్టించడం యొక్క ఉద్దేశ్యం ఏమిటి?

### మలాకీ 2 : 15

**మరియు కొంచెముగానైనను దైవాత్మనొందినవారిలో ఎవ రును ఈలాగున చేయలేదు; ఒకడు చేసినను ఏమి జరిగెను? దేవునిచేత సంతతి (godly seed) నొందవలెనని అతడు యత్నము చేసెను గదా;**

దేవుడు మానవుడిని సృష్టించడం వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటంటే, మానవుడిని దైవ భక్తి గల సంతానము కలిగి ఉండేలా సృష్టించాడు. ఈ సంతానం పొందడానికి, ఆయన మొదటి మానవుడైన ఆదామును పరీక్షించాడు. ఆదాము పరీక్షలో విఫలమయ్యాడు. ఆదాము విఫలమైనందున, అతన్ని నాశనం చేసి మరొకరిని సృష్టించే పరిపూర్ణ శక్తి దేవునికి ఉంది. కానీ దేవుడు ఆదామును నాశనం చేయలేదు, బదులుగా, ఆయన తన ప్రణాళికను అతని ద్వారా నెరవేర్చాలని కోరుకున్నాడు, మరియు ఆయన అతన్ని రక్షించాడు మరియు అతన్ని ఎక్కువగా ప్రేమించాడు. కొంతకాలం జీవించి చనిపోవడానికి ఆయన ఈ ఆదామును సృష్టించలేదు. శాశ్వత జీవితాన్ని పొందడానికి, శాశ్వతంగా జీవించడానికి ఆయన అతన్ని సృష్టించాడు. కానీ అతని అవిధేయత కారణంగా, శాశ్వతంగా జీవించే శాశ్వత జీవితాన్ని అతను కోల్పోయాడు. ఆ విధంగా, సృష్టించబడిన ఆదాము ద్వారా, మరణం మొత్తం ప్రపంచానికి వచ్చింది. ఈ మరణం నుండి మొత్తం మానవ జాతిని రక్షించడానికి మరియు దైవ భక్తి గల

సంతానము కావడానికి దేవుడు ఈ మానవ జాతిపై ఉంచిన ప్రేమనే దేవుని దైవిక ప్రణాళిక.

దేవుడు మానవుడిని సృష్టించడం యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, మానవ జాతి ఈ భూమిపై మూడు ప్రపంచాల వ్యవధిలో ఈ ప్రణాళికను నేర్చుకోవడం మరియు దైవ భక్తి గల సంతానాన్ని సృష్టించడం. అలా మొదటి మనిషిని సృష్టించిన తర్వాత జరిగినవి చూద్దాం.

**ఆదికాండం 2 : 7**

**దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.**

దేవుడు భూమి యొక్క మట్టితో అన్ని జంతువులను సృష్టించాడు. అదే భూమిలోని మట్టితోనే మానవులను నిర్మించాడు. అందుకే చనిపోయిన తర్వాత తిరిగి అదే మట్టి కే చేరుకుంటాము. మట్టితో మనిషిని నిర్మించి (అంటే ఒక బొమ్మ లాగ చేయడం కాదు కానీ మట్టి లోని మూలకాలను, ఖనిజాలను ఉపయోగించి) నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా జీవాత్మ గా ప్రాణం పోసుకోవడం చూడగలము. అందుకే భూమిలోని మట్టిలోనే పెరిగిన చెట్ల యొక్క పండ్లను ఆహారంగా తిన్నాడు. అందుకనే మట్టిలో ఉండే అనేక మూలకాలు, ఖనిజాలు మనిషి శరీరం లో ఉంటున్నాయి.

ఉదాహరణకి: వాటిని మనిషి నుండి సేకరిస్తే ఏమేమి చేయగలమో అని చూస్తే,

భాస్వరం – 2200 అగ్గి పెట్టెలకు సరిపడా

మెగ్నీషియం – 1 చెంచా ఉప్పు

సల్ఫర్ – 1 పడి (పాతకాలం నుండి బియ్యం కొలిచే పాత్ర)

చక్కెర – 5 గ్లాసుల టీ కి సరిపడా

ఇనుము – 5 చిన్న ఇనుప గుండులకు సరిపడా

కొవ్వు – 7 సబ్బులకు సరిపడా

ఆమ్లం – 1 పాకెట్ నిమ్మరసం

కార్బన్ – 1000 పెన్సిల్లకు సరిపడా

మన చేతుల్లో ఉన్న పవిత్ర బైబిల్ నిజమైన పుస్తకం అని, దీన్ని నిరూపించడానికి దేవుడు మనకు చాలా మార్గాలు ఇచ్చాడని అందులో ముఖ్యంగా సైన్స్ బైబిల్ లో చెప్పబడినవి నిజమే అని చెప్పేంతగా ఉన్నాయి ప్రతిదీ. తర్వాత ఏమి జరిగిందో చూద్దాం.

**ఆదికాండం 2 : 19**

**దేవుడైన యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశపక్షిని నేల నుండి నిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల ప్రతిదానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి కలిగెను.**

ఏదేను తోటలో మనిషిని సృష్టించి, సంతోషంగా మరియు విసుగు చెందకుండా ఉండటానికి, ముందుగానే మట్టితో భూమి, ఆకాశంలలోని జంతువులను మరియు పక్షులను సృష్టించి, ఆదాము వాటికి ఏ పేరు పెడతాడోనని చూడడానికి వాటిని అతని యొద్దకి రప్పించాడు దేవుడు. అప్పుడు ఆదాము వాటికి ఏ పేరు పెట్టాడో వాటికి ఆ పేరు కలిగినదిగా మరియు అవన్నీ మనిషి కోసం సృష్టించాడని చూడగలము.

## ఏదేను తోట ఎక్కడ ఉండి ఉండేది?

కాలక్రమేణా ఈ ఏదేను తోటను మరుగు చేశాడు దేవుడు, కాబట్టి

అది ఎక్కడ ఉండి ఉండవచ్చు అంటే అది ఉన్న ప్రదేశం ఇరాక్ దేశంలో ఉండి ఉండవచ్చు, కారణం ఆ తోట చుట్టూ 4 నదులు – పీషోను, గీహోను, హిద్దెకెలు మరియు యూఫ్రటీసులు ప్రవహించేవిగా బైబిల్ లో చూడగలము. అందులోని 2 నదులు కాలక్రమేణా ఎండిపోయాయి. నేటికీ మరో 2 నదులు ప్రవహిస్తున్నాయి, అవి హిద్దెకెలు (టైగ్రిస్) మరియు యూఫ్రటీసు. అవి ఇప్పటి ఇరాక్ దేశం (పాత పేరు – బబులోను) లో ఉన్నాయి.

## దేవుడు, ఆదాము కి ఒక ఆజ్ఞ ఇవ్వటం

### ఆదికాండం 2 : 16 – 17

**16 మరియు దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును;**
**17 అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.**

ఏదేను తోటలో ఏ చెట్ల ఫలమునయిన తినవచ్చు కానీ మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టు ఫలమును మాత్రం తినకూడదు, ఒకవేళ తింటే, తిన్న దినమునే చనిపోదువు అని దేవుడు చెప్పాడు.

### ఆదికాండం 2 : 20

**అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశ పక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను. అయినను ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేక పోయెను.**

అంతా సాఫీగా పోతున్న సమయములో, ఆదాము జంతువులలో జంటను కలిగి ఉండటం చూస్తాడు. అప్పుడు ఆదాము ఒంటరిగా ఉన్నానని అనుకోవటం, దానిని దేవుడు చూసి నరుడు ఒంటరిగా ఉండటం మంచి కాదని ఎంచి,

**ఆదికాండం 2 : 21, 22**

**21 అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్క టెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చి వేసెను.**

**22 తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చెను.**

ఆదాము కు గాఢ నిద్ర (మత్తు) ను కలుగ చేసి తన ప్రక్కటెముక లో ఒక దాని నుండి స్త్రీ ని నిర్మించి, తన దగ్గరికి తీసుకుని రావటం చూడగలము. వీరు మన మొదటి తల్లిదండ్రులు, వీరు కొంత కాలము బాగా సంతోషం గానే ఏదేను తోటలో ఉండి ఉంటారు, తర్వాత అధ్యాయములో చూస్తే సర్పము రాక చూడగలము.

**ఆదికాండం 3 : 4 – 5**

**4 అందుకు సర్పము మీరు చావనే చావరు;**

**5 ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా**

హవ్వ ఒంటరిగా ఉన్నప్పుడు సర్పం ఆమెను మోసం చేసిందని బైబిల్ చెబుతోంది. ఆ రోజుల్లో సర్పం మాట్లాడిందా? లేదు. అక్కడికి వచ్చింది సర్పం కాదు, సాతాను! మరి ఇక్కడ, సర్పం ఎందుకు ప్రాతినిధ్యం వహిస్తుంది? దానికి కారణం, సర్పం చాలా మోసపూరితమైనది మరియు ప్రాణాంతకమైన విషపూరితమైనది, కాబట్టి సాతాను ఇక్కడ సర్పం ద్వారా ప్రాతినిధ్యం వహిస్తాడు **(కీర్తనలు 58:4; 140:3)**. మీరు దానిని తిన్న రోజున మీరు చావరు, తిన్న రోజే మీ కళ్లు తెరుచుకుని, మంచి, చెడులను ఎరిగిన

దేవతల వలె అవుతారని దేవునికి తెలుసు, కాబట్టే తినవద్దని చెప్పాడని చెప్పి, అతను తన మహిమను హవ్వకు చూపించి ఉండాలి. కాబట్టి హవ్వ మోసపోయింది. ఇలా, హవ్వను మోసం చేసింది సర్పం కాదు, సాతాను.

ఇక్కడ కొన్ని ప్రశ్నలు మన మనస్సులో కలుగుతాయి, అవేవంటే, ఇంతకి సాతాను ఎవరు? సాతాను ఎక్కడ నుండి వచ్చాడు? దేవుడు సాతాను అనే పాత్రను సృష్టించాడా? ఈ సాతాను హఠాత్తుగా ఎందుకు వచ్చాడు? ఎందుకు ఈ పని చేస్తున్నాడు? ఆదాము మరియు హవ్వ జీవితంలో అతను రావాల్సిన అవసరం ఏమిటి? వీటిని గురించి రానున్న తర్వాత పాఠమైన – **మీ విరోధి అయిన సాతాను** అనే పాఠంలో మనం చూడబోతాము., అతను ఎవరు? అతని మూలం ఏమిటి? అతను ఎందుకు సాతాను గా మారాడు? ఇప్పుడు అతని పరిస్థితి ఏమిటి? అతని ముగింపు ఏమిటి? ఈ విషయాలతో పాటు చూడబోతాము.

## సాతాను చెప్పిన మొదటి మాట

అబద్ధం. అందుకే, యేసు మొదటి రాకడ లో వచ్చినప్పుడు, అతను ఇశ్రాయేలీయులతో ఏమి చెప్పాడో మనం చూడవచ్చు.

### యోహాను 8 : 44

**మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు; మీ తండ్రి దురాశలు నెరవేర్చ గోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచినవాడు కాడు; వానియందు సత్యమేలేదు; వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము ననుసరించియే మాటలాడును; వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునై యున్నాడు.**

అతని దగ్గర సత్యం లేనందున అతను సత్యంలో నిలబడలేడు.

అతను అబద్ధమాడునప్పుడు, తన స్వభావము అనుసరించియే మాటలాడును, ఎందుకంటే వాడు అబద్ధికుడు, అబద్ధమునకు తండ్రి గా ఉన్నాడు. **దేవుని ఆజ్ఞకు విరుద్ధంగా చేయటానికి, సాతాను నోటి నుండి వచ్చిన మొదటి విషయం ఏమిటంటే అబద్ధము.** తర్వాత ఏమి జరిగిందో మనకు తెలుసు.

### ఆదికాండం 3 : 6

**స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచి దియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమై నదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలము లలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడుకూడ తినెను;**

స్త్రీ ఆ చెట్టు ఫలములలో కొన్ని తీసుకుని తిని, తనతో పాటు తన భర్త కి ఇచ్చింది. ఆదాము కి ఇచ్చినప్పుడు, ఇది తినకూడదని దేవుడు చెప్పాడు, కాబట్టి నేను తినను అని చెప్పాల్సింది. ఎందుకంటే దేవుని ఆజ్ఞకు విరుద్ధంగా నడుచుకుని, తింటే చనిపోతామని బాగా తెలుసు. అయినా అతను తిన్నాడు.

### హవ్వ ఫలమును ఇచ్చినప్పుడు, ఆదాము ఎందుకు తిన్నాడు?

**ఆదామును మోసం చేయడం కష్టమని సాతాను గ్రహించాడు, కాబట్టి అతను తన బలహీనతను ఆసరాగా చేసుకుని దాని ద్వారా అతన్ని మోసం చేయాలని ఆలోచన చేశాడు.** ఆదాము బలహీనత ఏమిటంటే **అతనికి హవ్వ మీద ఉన్న అమితమైన ప్రేమ.** ఆదాము కు తెలిసే తినటం అంటే తనకు తాను ఆత్మహత్య చేసుకున్నట్లే అయింది. హవ్వ ఆ ఫలమును తిన్నది కాబట్టి ఎలాగో చనిపోబోతుంది, తాను లేని

జీవితం కష్టం అనుకుని ఆదాము కూడా ఫలమును తిన్నాడు. తద్వారా అతను దేవునితో చేసుకున్న నిబంధనను కూడా ఉల్లంఘించాడు **(హోషేయ 6:7)**. ఆ విధంగా సాతాను ఆదామును హవ్వ ద్వారా మోసం చేశాడు. తద్వారా **ఆదాము దేవునికి అవిధేయత చూపాడు.**

## ఆదాము దేవునికి లోబడి జీవించాడా?

లేదు. ఇది కేవలం చిన్న పరీక్ష మాత్రమే కదా అని, పండు తినకుండా ఉండాల్సింది అని మనం అనుకోవచ్చు. మనకు ఇది ఒక చిన్న పరీక్ష కావచ్చు, కానీ అనుభవం లేని వారికి చాలా పెద్ద పరీక్ష. దాని ఫలితంగా, ఏదేను తోట నుండి బయటికి పంపడం, వారికి కయీను మరియు హేబెలు పుట్టడం మరియు వారి గురించి మనం చూడగలము బైబిల్ లో. హేబెలు బలిని దేవుడు అంగీకరించాడు కానీ కయీను బలిని అంగీకరించలేదు. కయీను తన సోదరునిపై అసూయపడ్డాడు. దేవుడు అతన్ని హెచ్చరించినప్పటికీ, అతను దానిని గ్రహించలేదు మరియు అతను పొలంలో ఉన్నప్పుడు, కయీను హేబెలును చంపాడు. కాబట్టి దేవుడు కయీనుతో, "నీ సోదరుడు ఎక్కడ?" అని అడిగినప్పుడు, అతను, "నేను అతని కాపలాదారుడినా?" అని అడిగాడు. అతన్ని సృష్టించిన ప్రభువుతో "నాకు తెలియదు" అని అబద్ధం చెప్పడానికి ధైర్యం చేశాడు. అందువలన, ఈ మానవ జాతికి మొదటి మరణం కోపం/అసూయ వల్ల సంభవించింది మరియు అది మరణంతో ముగిసింది.

## ఎవరు మొదట చనిపోయి ఉండాలి?

ఆదాము. అలా అయితే హేబెలు ఎందుకు మొదట చనిపోయాడు? ఆదాము ముందుగా చనిపోయి ఉంటే, మరణం ఏమిటో గ్రహించే అవకాశం ఆదాముకు ఉండేది కాదు. చనిపోవడం అంటే మరియు దాని యొక్క పరిణామాలు ఏమిటో ఆదాము కు తెలియాలని.

## మొదటి హంతకుడు ఎవరు?

కయీనా? కాదు, అపవాది అయిన సాతాను మొదటి హంతకుడు. అతనే అబద్ధాలకు కూడా మూలం (**యోహాను 8:44** లో ఆది నుండి వాడు నరహంతకుడని చూడగలము). అతను హేబెలును హత్య చేయమని కయీనును ప్రేరేపించాడని 1 **యోహాను 3:12** లో “మనము కయీను వంటివారమై యుండరాదు. **వాడు దుష్టుని సంబంధియై తన సహోదరుని చంపెను;** వాడతనిని ఎందుకు చంపెను? తన క్రియలు చెడ్డవియు తన సహోదరుని క్రియలు నీతి గలవియునై యుండెను గనుకనే గదా?” అని చూడగలము.

దేవునికి ఇష్టమైన వారిని దేవునితో వారి సంబంధం నుండి వేరు చేయడమే సాతాను కుట్ర. దీని ఆధారంగా, హేబెలును చంపాలనే సాతాను ప్రణాళిక దీని ఆధారంగా ఉంది. కాబట్టి కయీను తన సహోదరుడిని చంపలేదు. అతన్ని హత్య చేయడానికి ప్రేరేపించింది దుష్టుడే. ఆ తర్వాత, మళ్లీ ఆదాము కి పిల్లలు పుట్టారు. జనాభా పెరుగులోంది. జనాభా పెరుగుతున్నప్పుడు, అకస్మాత్తుగా దేవుడు ఈ ప్రపంచాన్ని నాశనం చేయాలని నిర్ణయించుకున్నాడు, ఎందుకు? సాతాను చేసిన తదుపరి కుట్రను ఇక్కడ మనం పరిశీలించవచ్చు. ఈ ప్రశ్నకు బదులుగా, ఒక వచనము నుండి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం. క్రొత్త నిబంధనలో, మన అపొస్తలుడైన పౌలు వ్రాసాడు.

### హెబ్రీయులకు 2 : 5

### మనము మాటలాడుచున్న ఆ రాబోవు లోకమును ఆయన దూతలకు లోపరచలేదు.

మనం ప్రస్తుతం రెండవ ప్రపంచంలో ఉన్నామని మనకు తెలుసు. మన ప్రభువైన యేసు క్రీస్తు కూడా రెండవ ప్రపంచంలో జన్మించాడు. అపొస్తలుడైన

పౌలు కూడా రెండవ ప్రపంచంలో ఉన్నాడు. మరి, పౌల్ ఇక్కడ రాబోవు లోకము/ప్రపంచము గురించి మాట్లాడుతున్నాడు అంటే 3వ ప్రపంచం అయిన యేసుక్రీస్తు రాజ్యం/వెయ్యేళ్ళ రాజ్యం గురించి. "మనము మాటలాడుచున్న ఆ రాబోవు లోకమును ఆయన దూతలకు లోపరచలేదు" అంటే దానికి ముందు ఉన్న ప్రపంచాలు అయిన మొదటి మరియు రెండవ ప్రపంచాలు దూతలకు లోపరచాడని గమనించవచ్చు మరియు రాబోయే కొత్త ఆకాశం మరియు కొత్త భూమి దేవదూతలకు లోబడి ఉండవని అంటే దేవునికి లోబడి ఉంటుందని ఈ వచనం నుండి స్పష్టంగా తెలుస్తుంది. ఆ దూతలు మరెవరో కాదు దేవుని దూతలు.

## దేవదూతలకు లోబడి ఉన్న మొదటి రెండు ప్రపంచాలకు ఏమి జరిగింది?

మొదటి ప్రపంచంలోని ప్రజలను రక్షించే బాధ్యతను దేవుడు దేవదూతలకు అప్పగించాడు. అయితే, ఆ దేవదూతలు మానవాళిని తప్పుదారి పట్టించి దేవునికి అవిధేయత చూపారు. ఆ విధంగా, దేవదూతలకు లోబడి ఉన్న మొదటి ప్రపంచం నీటితో నాశనం చేయబడింది. ప్రజలు దీనిని నిజాయితీగా గ్రహించలేదు. మొదటి మరియు రెండవ ప్రపంచాలు పడిపోయిన దేవదూతలకు లోబడి ఉన్నందున, చాలా అన్యాయం, అక్రమం మరియు దేవునికి నచ్చని సంఘటనలు జరుగుతున్నాయి. మొదటి రెండు ప్రపంచాలు దేవదూతలకు ఎలా లోబడి ఉన్నాయో ఈ పాఠాలలో మనం వివరంగా చూస్తాము.

ఆదాము మరియు హవ్వ లు ఈ ప్రపంచంలో పెరగడం ప్రారంభించినప్పుడు, దేవుడు పరలోకంలో ఉన్నాడు. ఈ లోకంలో, తన ప్రణాళికలను ప్రజలకు వివరించడానికి, దేవ దూతలను పంపేవారు. వారు ఈ ప్రపంచానికి మానవ రూపాన్ని/ శరీరాన్ని ధరించుకుని, దేవుని గురించి

మరియు అతని ప్రణాళికల గురించి మాట్లాడేవారు. దీనికి ఆధారంగా **హెబ్రీయులు 1:13,14** లో "…. అని దూతలలో ఎవనిని గూర్చియైనయెప్పుడైనను చెప్పెనా? వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?" అని చూడగలము.

## దేవదూతలు మానవులుగా, శరీరం తో రాగలరా?

- **అబ్రాహాము జీవితంలో** ముగ్గురు మనుష్యులు తన యెదుటకి రాగా, వారికి ఉపచారం చేసి, ఆహారమును సిద్ధం చేయటం, తర్వాత వారు తిని వారిలో నుండి ఇద్దరు దూతలు సొదొమ లో ఉన్న లోతును ఇంటికి మానవ రూపంలో వెళ్ళటం మరియు ఆ పట్టణంను నాశనం చేయటం ఆదికాండం 18వ అధ్యాయం లో చూడగలము.

- **యాకోబు జీవితంలో**, ఆదికాండము 32:24-30 లలో, యాకోబు ఒంటరిగా ఉన్నప్పుడు, ఒక వ్యక్తి తెల్లవారుజాము వరకు అతనితో పోరాడాడు. నరుడు అని పిలువబడే అతను దేవుని దూత అని హోషేయ 12:3,4 లలో చెప్పబడింది.

- అలానే, **మన ప్రభువైన యేసుక్రీస్తు జీవితంలో కూడా,** మరణం నుండి పునరుత్థానం అయిన తర్వాత, అతను అనేక రూపాలను ధరించాడు. ఉదాహరణకు, మగ్దలేనే మరియ కి తోటమాలిగా, ఎమ్మాకు మార్గం లో శిష్యులతో పాటు మనిషిగా, తలుపులు వేయబడిన గదిలో శిష్యుల మధ్యలో ఆత్మగా, తోమాకి సిలువ వేయబడిన శరీరంగా ఇంకా అనేక రూపాలను తీసుకున్నాడు.

కాబట్టి, దేవదూతలు మానవ శరీరాన్ని ధరించి మనుషులతో

వ్యవహరించారని బైబిల్ మనకు చెబుతుంది. కాబట్టి, దేవదూతలు మానవ శరీరంలోకి రాగలరని లేఖనాలలో ఎటువంటి సందేహం లేకుండా కనుగొన్నాము.దేవుడు వీరిని వచ్చి వెళ్ళటానికి, ఆయన సందేశాలను పంచుకోవటానికి అనుమతించారు. అయితే, ఇక్కడికి వచ్చి ఏం చేశారు అంటే ఈ ప్రపంచంలోని నరుల కుమార్తెలు చక్కని వారని చూచి వారందరిలో తమకు మనస్సు వచ్చిన స్త్రీలను వివాహము చేసుకుని, ఇతర వ్యక్తుల వలె జీవించడం ప్రారంభించారు. దీనిని ఈ క్రింది వచనములలో చూడగలము.

**ఆదికాండం 6 : 1, 2, 4**

**1 నరులు భూమి మీద విస్తరింప నారంభించిన తరువాత కుమార్తెలు వారికి పుట్టినప్పుడు**

**2 దేవుని కుమారులు నరుల కుమార్తెలు చక్కనివారని చూచి వారందరిలో తమకు మనస్సు వచ్చిన స్త్రీలను వివాహము చేసికొనిరి.**

**4 ఆ దినములలో నెఫీలులను వారు భూమి మీదనుండిరి; తరువాతను ఉండిరి. దేవుని కుమారులు నరుల కుమార్తెలతో పోయినప్పుడు వారికి పిల్లలను కనిరి. పూర్వ కాలమందు పేరు పొందిన శూరులు వీరే.**

సాతాను దేవదూతలను కూడా మోసగించి, వారిని స్త్రీలతో సంబంధాలు పెట్టుకునేలా ప్రేరేపించాడు. ఈ దేవదూతలు అపవాది కుతంత్రంతో మోసపోయి, వారు మానవ స్త్రీలతో సంబంధాలు కలిగి పిల్లలను కన్నారు. వారికి పుట్టిన పిల్లలు రాక్షసులు అయ్యారు, బలవంతులయ్యారు. ఆ తర్వాత జరిగే విషయములను ఈ క్రింది వచనముల ద్వారా పరిశీలన చేద్దాం.

**ఆదికాండం 6 : 5, 6, 7**

**5 నరుల చెడు తనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము**

**యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి**

**౬ తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.**

**7 అప్పుడు యెహోవా నేను సృజించిన నరులును నరులతోకూడ జంతువులును పురుగులును ఆకాశ పక్ష్యాదులును భూమి మీద నుండకుండ తుడిచివేయుదును; ఏలయనగా నేను వారిని**

భూమిపై వారి దుష్టత్వం పెరిగింది. కాబట్టి దేవుడు వారిని నాశనం చేయాలనుకున్నాడు. కానీ, ప్రస్తుత ప్రపంచంలో దుష్టత్వం చాలా ఎక్కువగా ఉంది అయిన దేవుడు దీనిని నాశనం చేయలేదంటే మొదటి ప్రపంచాన్ని నాశనం చేయడానికి కారణం మానవుల దుష్టత్వం మాత్రమే కాదు.

దేవుడు దానిని నాశనం చేయడానికి కారణం, దేవుడు మనిషిని సృష్టించిన విధం మరియు ఉద్దేశ్యం వేరు అలానే దేవదూతలను సృష్టించిన విధానం మనిషికి భిన్నంగా మరియు వేరే ఉద్దేశ్యంతో ఉంది.

ఈ సందర్భంలో, దేవదూతలు మానవ స్త్రీలతో కలిసారు. తద్వారా, మానవుల రక్తం మరియు దేవదూతల రక్తం కలిసిపోయాయి. కాబట్టి, దేవుడు మనిషి కోసం చేసిన ప్రణాళికను నెరవేర్చడం ఆమోదయోగ్యం కాదు. అందువల్ల, రెండు రక్తంలతో కలిసిన మానవ జాతితో పాటు జంతువులను, పురుగులను, ఆకాశ పక్ష్యాదులను అంటే సమస్త జీవరాశులను నాశనం చేయాలని నిర్ణయించుకున్నాడు అంటే ఆ దేవదూతలు వాటి రూపాలుగా మారి వాటితో కూడా కలిసారు. కానీ దేవుడు నోవహును మరియు అతని కుటుంబాన్ని రక్షించడానికి ఎంచుకున్నాడు. ఎందుకు?

## దేవుడు నోవహును ఎంచుకున్నాడు

### ఆదికాండం 6 : 8, 9

**8 అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను.**
**9 నోవహు వంశావళి యిదే. నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడునై యుండెను. నోవహు దేవునితో కూడ నడచినవాడు.**

దేవదూతలు మనుష్యుల మధ్యకు వచ్చినప్పుడు, ప్రజలు చాలా దుష్టులయ్యారు. వారు తమ స్వంత మార్గాలను తప్పి, దేవదూతలతో నడవడం ద్వారా ప్రజలు తమను తాము చెడగొట్టుకున్నారు. ఈ ప్రజలందరిలో దేవదూతల రక్తంతో కలవని ఒకే ఒక కుటుంబం ఉంది, అది నోవహు కుటుంబం. ఈ నోవహు దేవునితో నడిచాడు. అతను నీతిమంతుడు మరియు నిందారహితుడు. కాబట్టి, నోవహును ఎంచుకున్నాడు. అందుకే, నోవహుతో ఇలా అన్నాడు.

### ఆదికాండం 6 : 3

**అప్పుడు యెహోవానా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు; వారు తమ అక్రమ విషయములో నరమాత్రులై యున్నారు; అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగునని నెను.**

దీనిని ఆధారం చేసుకుని చాలా మందికి అర్థమయ్యేది ఏమిటంటే, మనిషి జీవిత కాలం 120 సంవత్సరాలు మాత్రమే అని కానీ ౭౦-౮౦ సంవత్సరాలు అనే వచనములు కలవు. అలాంటిదేమీ కాదు ఇది. **చెప్పబడిన వరద రావడానికి 120 సంవత్సరాలు సమయం అని,** తర్వాత ఈ ప్రపంచాన్ని నాశనం చేయబోతున్నానని దేవుడు చెప్పాడు. కాబట్టి, నీ కోసం ఓడను చితిసారకపు మ్రానుతో తయారుచేయమని చెప్పి, దానికి కావలసిన పూర్తి కొలతలు చెప్పాడు. **ఓడ ను తయారుచేయటానికి**

**నోవహు కి 120 సం. సమయం పడుతుందని తెలిసే ఆ సమయం ను ఇచ్చాడు,** అంటే ఓడ ఎంత పెద్దదిగా ఉంటుందో మనం అర్ధం చేసుకోగలము.

**ఆదికాండము 11:10-29** లలో జలప్రళయం తర్వాత మానవులు దాదాపు 500 సంవత్సరాలు జీవించారని మనం చూడవచ్చు. నోవహు జలప్రళయం తర్వాత 350 సంవత్సరాలు జీవించాడు. నోవహు మొత్తం జీవిత కాలం 950 సంవత్సరాలు. ఆ తరువాత, మనిషి జీవిత కాలం తగ్గడం ప్రారంభమైంది. ఓడ నిర్మాణం చూస్తే, 300 మూరల పొడుగును 50 మూరల వెడల్పును 30 మూరల యెత్తును గలదై **(ఆది 6:14 – 16)** అంటే 450 అడుగుల పొడవు, 75 అడుగుల వెడల్పు మరియు 45 అడుగుల ఎత్తు (ఒక మూర అంటే ఒకటిన్నర అడుగులు). ఆ ఓడ 40 పగలు మరియు రాత్రులలో వచ్చే వర్షంను, వరదలను తట్టుకునే ఓడగా ఉన్నది. దీనిని మూడు అంతస్తులతో నిర్మించడం, దిగువ డెక్లో జంతువులను ఉండునట్లు, రెండవ డెక్లో ఆహార నిల్వలు చేయాలని, పై డెక్లో పక్షులు ఉండునట్లు చెప్పాడు.

## ఓడను నిర్మించే కాలం మొత్తం నోవహు నాశనము గురించి బోధించాడా?

ఆదికాండములో ఎక్కడా నోవహు, వర్షం ద్వారా లోకాన్ని నాశనం చేయబోతున్నాడని చెప్పలేదు. కానీ దేవుడు పేతురును ఉపయోగించి నోవహు నీతిని ప్రకటించాడని రాశాడు (**2 పేతురు 2:5** లో నీతిని ప్రకటించిన నోవహు అని చూడగలము). నోవహును నీతిని ప్రకటించాడని చెప్పిన ఈ వచనం ఆధారంగా, దేవుడు లోకాన్ని నాశనం చేయాలని నిర్ణయించుకున్నాడు కానీ వారు వినలేదనే వాస్తవం ఆధారంగా నోవహు నాశనము గురించి బోధించాడని ఖచ్చితంగా చెప్పవచ్చు మరియు **మత్తయి 24:37-39** లలో నోవహు నాశనము గురించి బోధించాడని యేసు

చెప్పిన దాని ఆధారంగా, అందరూ నాశనం అయ్యే వరకు వారు దానిని గ్రహించలేదు.

## నోవహు సమయంలోని ప్రజలు ఎందుకు నమ్మలేదు?

**ఆదికాండము 2:5,6**

**5 అది వరకు పొలమందలి యే పొదయు భూమి మీద నుండలేదు. పొలమందలి యే చెట్టును మొలవలేదు; ఏలయనగా దేవుడైన యెహోవా భూమి మీద వాన కురిపించలేదు, నేలను సేద్యపరుచుటకు నరుడు లేడు**

**6 అయితే ఆవిరి భూమినుండి లేచి నేల అంతటిని తడిపెను.**

దేవుడు వర్షంతో లోకాన్ని నాశనం చేయబోతున్నాడని నోవహు బోధించినప్పుడు ప్రజలు నమ్మలేదు. వర్షం ఎలా ఉంటుందో వారికి ఎందుకు తెలియలేదు? మొక్కలు పెరగడానికి అవసరమైన నీరు భూమి నుండి పైకి లేచే పొగమంచు ద్వారా తేమగా ఉందని, మొక్కలు పెరగడానికి ఆ నీరు సరిపోతుందని వారికి తెలియకపోవడం వలన. ఈ విధంగా, భూమి పొగమంచుతో తేమగా ఉంది, కాబట్టి వర్షం పడలేదు. అందువల్ల, వారికి వర్షం గురించి తెలియదు. ఈ విధంగా, దేవుడు వర్షంతో ప్రపంచాన్ని నాశనం చేయబోతున్నాడని నోవహు ప్రజలకు చెప్పిన దానిని వారు అంగీకరించలేకపోయారు. కానీ నోవహు దేవుడు చెప్పిన దానిని నమ్మాడు దేవుని మీద విశ్వాసం (**హెబ్రీయులకు 11:1**) తో మరియు దేవుడు తనకు ఆజ్ఞాపించినదంతా చేశాడు.

తద్వారా, అతను మరియు అతని కుటుంబం రక్షించబడ్డారు. నోవహు దేవునితో నడిచాడు మరియు దేవునికి విధేయత చూపాడు కాబట్టి

ఇది జరిగింది. కానీ, ఆ ప్రజలు అవిధేయత చూపిన దేవదూతలతో నడిచారు. అందుకే వారు దేవుణ్ణి మరియు దేవుని ప్రణాళికను అంగీకరించలేకపోయారు. అదేవిధంగా, ఈ రోజుల్లో, నోవహు వంటి దేవునితో సంబంధం ఉన్న వారు మాత్రమే మానవుని కోసం దేవుని ప్రణాళికను మరియు ఆయన ఏమి చేస్తున్నారో తెలుసుకుంటారు మరియు అర్థం చేసుకుంటారు.

## మత్తయి 24:37-39

**37 నోవహు దినములు ఏలాగుండెనో మనుష్యకుమారుని రాకడయును ఆలాగే ఉండును.**

**38 జలప్రళయమునకు ముందటి దినములలో నోవహు ఓడలోనికి వెళ్లిన దినము వరకు, వారు తినుచు త్రాగుచు పెండ్లి చేసికొనుచు పెండ్లికిచ్చుచునుండి**

**39 జలప్రళయమువచ్చి అందరిని కొట్టుకొనిపోవు వరకు ఎరుగక పోయిరి; ఆలాగుననే మనుష్యకుమారుని రాకడ ఉండును.**

మొదటి ప్రపంచంలో దేవుని నుండి హెచ్చరిక పొందిన నోవహు, ప్రపంచం నీటితో నాశనం అవుతుందనే దేవుని ప్రణాళిక గురించి బోధించి హెచ్చరించినా వారు దానిని గురించి పట్టించుకోలేదు మరియు జలప్రళయం అందరినీ తుడిచిపెట్టివేస్తుందని గ్రహించలేదు. దేవుడు తన ద్వారా ఏమి చేయబోతున్నాడో ప్రపంచానికి చెప్పినందుకు మరియు విధ్వంసం నుండి తప్పించుకోవడానికి ఓడను నిర్మించినందుకు నోవహును వారు ఎగతాళి చేసి, అతన్ని వెర్రివాడిగా పిలిచారు. అదేవిధంగా, ఈ రోజుల్లో మనిషి గురించిన దేవుని ప్రణాళిక ను, ప్రపంచాన్ని హెచ్చరించే ఆయన ప్రజలను ఈ లోకంలోని వారు ఎగతాళి, అపహాస్యం చేస్తారు మరియు వెర్రివాళ్ళు అని పిలుస్తారు. ఏదేమైనా, దేవుడు తన ప్రణాళికను ఖచ్చితంగా నెరవేరుస్తాడు. కాబట్టి, నోవహు కాలంలో వలె, వారు నాశనం వరకు దేవుని ప్రణాళికను

తెలుసుకోలేరు. కాబట్టి, ఈ రోజుల్లో ప్రపంచం అగ్ని ద్వారా నాశనం అయ్యే వరకు దేవుడిని మరియు ఆయన ప్రణాళికను అర్థం చేసుకోరని బైబిల్ చెబుతుంది. అలా నోవహు ఓడ ను పూర్తిగా నిర్మించిన తర్వాత, ఏమి జరిగిందో చూద్దాం.

**ఆదికాండం 7 : 13, 14**

**13 ఆ దినమందే నోవహును నోవహు కుమారులగు షేమును హామును యాపెతును నోవహు భార్యయు వారితోకూడ అతని ముగ్గురు కోడండ్రును ఆ ఓడలో ప్రవేశించిరి.**

**14 వీరే కాదు; ఆయా జాతుల ప్రకారము ప్రతి మృగమును, ఆ యా జాతుల ప్రకారము ప్రతి పశువును, ఆయా జాతుల ప్రకారము నేలమీద ప్రాకు ప్రతి పురుగును,**

**ఆయా జాతుల ప్రకారము ప్రతి పక్షియు, నానావిధములైన రెక్కలుగల ప్రతి పిట్టయు ప్రవేశించెను.**

నోవహు, తన కుటుంబం 8 మంది మరియు ఆయా జాతుల ప్రకారం జంతువులను, పక్షులను, పురుగులను అందులోకి వచ్చునట్లు వాటన్నిటికీ ఆజ్ఞ ఇచ్చాడు ఓడ లో ప్రవేశించునట్లుగా.

**ఆదికాండం 7 : 15, 16**

**15 జీవాత్మగల సమస్త శరీరులలో రెండేసి రెండేసి ఓడలోనున్న నోవహు నొద్ద ప్రవేశించెను.**

**16 ప్రవేశించినవన్నియు దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము సమస్త శరీరులలో మగదియు ఆడుదియు ప్రవేశించెను; అప్పుడు యెహోవా ఓడలో అతని మూసివేసెను.**

అలా వారందరూ ప్రవేశించిన తర్వాత దేవుడే తలుపు మూయటం

చూడగలము, ఎందుకు? నోవహు తలుపు మూసి ఉండవచ్చు కదా? ఎందుకంటే, మరెవరూ ఓడ లోకి ప్రవేశించకుండా ఉండేందుకు, ఒకవేళ నోవహు తలుపు మూసే సమయం లో రాక్షస జాతిలో నుండి ఓ చిన్న పిల్లాడు (దేవదూతల రక్తం మానవులతో కలిసిపోయిన) నేను వస్తాను అని అంటే కాదని అనలేడు నోవహు, తద్వారా దేవుడు అనుకునే దైవ భక్తి గల సంతానం సృష్టించాలనే ఉద్ధేశ్యం మొత్తం మారిపోతుందని. కాబట్టే, దేవుడే తలుపు మూయటం చూడగలము.

వారు లోపలికి వెళ్లారు, మొదటి రోజు అయినది, రెండవ రోజు అయినది, మూడవ రోజు అయినది, అలా 7 రోజుల వరకు అసలు వర్షమే పడలేదు, వర్ష జాడనే లేదు. ఒకసారి ఆలోచించండి నోవహు పరిస్థితి, ఓడ చుట్టూ బయట ఉన్న జనం నోవహును, అతని కుటుంబం ను గురించి ఏమని అనుకుంటారు? ఒకవేళ మనమే అందులో ఉన్నామంటే బయట ఏమి జరుగుతుందోనని కాస్త కిటికీ తెరచి చూసేవారమేమో, కానీ వీరు విశ్వాసం తోనే ఉన్నారు. తర్వాత ఏమి జరిగిందో చూద్దాం.

## ఆదికాండం 7 : 11

**నోవహు వయసు యొక్క ఆరువందల సంవత్సరము రెండవ నెల పదియేడవ దినమున మహాగాధజలముల ఊటలన్నియు ఆ దినమందే విడబడెను, ఆకాశపు తూములు విప్పబడెను.**

నోవహు కు 600 సం. 2 వ నెల, 17 వ రోజున మహాగాధజలముల ఊటలన్ని మరియు ఆకాశపు తూములు తెరవబడెను అంటే సృష్టి తయారు సమయం లో రెండవ రోజున జలములను పైన జలములుగా, క్రింది జలములుగా వేరే చేసిన నీరు మొత్తంను వచ్చేట్లు దేవుడు చేశాడని అంటే భూమి లో నుండి నీరు పైకి చిందటం మరియు భూమి చుట్టూ ఉంచిన నీటి

వలయంను విప్పడం అని. భారీ వరద వచ్చి పర్వతాలన్నింటినీ కప్పేసింది. ఇది అన్ని పర్వతాల కంటే 36 అడుగుల ఎత్తుకి కప్పేసింది.

తొలిరోజు వర్షానికి బయట జనం చాలా సంతోషించి ఉండవచ్చు. నీరు పర్వతాలకు చేరుకోవడంతో, ప్రపంచంలోని ప్రజలందరూ, ముఖ్యంగా దేవునికి ఇష్టం కాని ప్రజలు నాశనమయ్యారు. ఈ పరిస్థితిలో, ఎవరూ రక్షించబడలేదు చివరికి పక్షులు, జంతువులు కూడా. నోవహు కుటుంబానికి ఏమైంది? వారు రక్షించబడ్డారు మరియు ఓడ లోని ప్రతిదీ రక్షించబడింది.

## అందరూ ప్రపంచలో నాశనమయ్యారా? ఆకాశం నుండి వచ్చిన దేవదూతలు నాశనమయ్యారా?

అందరూ నాశనం అయ్యారు కానీ దేవదూతలు మాత్రం నాశనం కాలేదు ఎందుకంటే వారు ఆత్మగా, గాలిలా ఉండేవారు. వారు కోరుకున్న ఏ రూపాన్ని అయినా తీసుకోవచ్చు. వారు మానవ రూపాన్ని తీసుకోవచ్చు. కావాలంటే మళ్లీ గాలిగా మారొచ్చు. వర్షం కురిసినప్పుడు వారు ఏమి చేసి ఉండవచ్చు? వర్షం కురిస్తే గాలిలా మారిపోయి ఉండవచ్చు. నీటి వల్ల అవి నాశనమై ఉండేవి కావు. దీన్ని మనం బైబిల్ లో ఎక్కడ చూడగలము?అదే సమయంలో, వారు పాపం చేశారు. వారి పేరు ఏమిటి అంటే పాపం చేసిన దేవదూతలు.పాపం చేసిన దేవదూతలను, దేవుడు వారిని పరలోకంలో నివసించడానికి అనుమతించాడా? లేదు.

## ఈ పడిపోయిన/పాపం చేసిన దేవదూతలు ఎక్కడ ఉన్నారు?

మన అపొస్తలుడైన పేతురు రాసిన పత్రికలో చూడగలము.

**2 పేతురు 2 : 4, 5**

**4 దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక,**
**పాతాళలోక మందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి, తీర్పుకు**
**కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను.**
**5 మరియు ఆయన పూర్వకాలమందున్న లోకమును విడిచిపెట్టక,**
**భక్తిహీనుల సమూహముమీదికి జలప్రళయమును రప్పించి నప్పుడు, నీతిని**
**ప్రకటించిన నోవహును మరి యేడుగురిని కాపాడెను.**

దేవుడు దేవదూతలకు ఇచ్చిన పనిని చేయలేదు, కానీ వారు సాతాను చేత మోసగించబడ్డాడు మరియు స్త్రీలను మోహించి, వారితో పిల్లలను కన్నాడు. ఈ పిల్లలు రాక్షసులుగా, బలవంతులుగా మారారు. ఇది దేవుని దృష్టిలో పాపం, ఎందుకంటే దేవుడు దేవదూతలను మరియు మానవులను సృష్టించిన విధానం మరియు వారికి ఉంచిన ఉద్దేశ్యాలు భిన్నంగా ఉన్నాయి. వారు ఈ ఉద్దేశ్యాలకి విరుద్ధంగా ప్రవర్తించినందున, దేవదూతల కారణంగా, ఆయన జలప్రళయంతో ఈ ప్రపంచంలోని ప్రతి దానిని నాశనం చేశాడు. దేవదూతలు తిరిగి వారి చోటికి (పరలోకం) తిరిగి వచ్చినప్పుడు, ఆయన వారి మార్గాన్ని అడ్డుకున్నాడు, ఆయన వారిని తప్పించుకోనివ్వలేదు, కానీ తీర్పు కోసం పాతాళలోకంలో బంధించి ఉంచాడు.

## పాతాళలోకంలో పడవేయబడటం అంటే ఏమిటి?

దాని మూల గ్రీకు పదం "టార్టరస్." టార్టరస్ అంటే వాయు స్థలం. అంటే, పరలోకం క్రింద మరియు భూమి పైన ఉన్న ప్రదేశం, **అదే భూమి వాతావరణం** (భూమికి దూరంగా వెళ్ళే కొద్ది చీకటిగానే ఉంటుంది).

ఈ దేవదూతలు బంధించబడి, వారి ఆధ్యాత్మిక శరీరాలలో

పరలోకానికి తిరిగి వెళ్ళకుండ మరియు వారి మానవ శరీరాలలో భూమికి తిరిగి రాకుండా నిరోధించబడ్డారు.

పాపం చేసిన దేవదూతలు నరకం/పాతాళం లోకి పడవేయబడ్డారని ఇది సూచిస్తుంది. బైబిల్లోని నరకం గురించిన పాఠంలో ఈ నరకం ఏమిటో మనం వివరంగా చూడవచ్చు. పాపం చేసిన ఈ దేవదూతలు జైలు/చెర లో ఆత్మలుగా మారారు. ఇది ఎప్పుడు జరిగినట్లు వచనం చెబుతుండంటే, పూర్వకాల లోకంలో, భక్తిహీనుల సమూహము మీదికి జలప్రళయమును రప్పించినప్పుడు, నీతిని ప్రకటించిన నోవహును, తన కుటుంబాన్ని రక్షించినప్పుడు, చనిపోకుండా ఉన్న వీరిని దేవుడు వదిలిపెట్టలేదని చూడగలము.

## జైలు/చెర లో ఉన్న ఆత్మలు ఎవరు?

### 1 పేతురు 3:20

**దేవుని దీర్ఘశాంతము ఇంక కని పెట్టుచుండినప్పుడు పూర్వము నోవహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా, అవిధేయులైన వారి యొద్దకు, అనగా చెరలో ఉన్న ఆత్మల యొద్దకు, ఆయన ఆత్మరూపి గానే వెళ్లి వారికి ప్రకటించెను. ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణ పొందిరి.**

నోవహు రోజుల్లో దేవుడు ఓపికగా వేచి ఉన్నప్పుడు, అవిధేయత చూపి పాపం చేసిన దేవదూతలను చెరలో ఉన్న ఆత్మలు అని పిలుస్తారు. వారు తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాసస్థలమును విడిచిన దేవదూతలను చెరలో తీర్పు కోసం బంధించి భద్రము చేసెను.

## దేవదూతల అసలు మహిమ ఏమిటి?

### యూదా 1 : 6

**మరియు తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాసస్థలమును విడిచిన దేవదూతలను, మహాదినమున జరుగు తీర్పు వరకు కటిక చీకటిలో నిత్యపాశములతో ఆయన బంధించి భద్రము చేసెను.**

ఈ దేవదూతలకు ఇవ్వబడిన అసలు మహిమ ఏమిటంటే, దేవుని సందేశాన్ని మానవులకు ప్రకటించి, దేవుని ఆజ్ఞల ప్రకారం వారిని నడిపించే బాధ్యత వారికి ఇవ్వబడింది. ఇది దేవుడు దేవదూతలకు ఇచ్చిన అసలు మహిమ. ఈ విధంగా, పాపం చేసిన దేవదూతలు తమ అసలు మహిమను కోల్పోయి అవిధేయత చూపినందున, తమ మొదటి స్థానాన్ని నిలుపుకోకుండా, వారి నివాసస్థలమును అంటే పరలోకమును విడిచిన దేవదూతలను మహాదినమున అంటే మన ప్రభువైన యేసుక్రీస్తు వెయ్యేళ్ళ రాజ్యంలో న్యాయతీర్పు కోసం, నిత్యపాశములతో ఆయన బంధించి అంటే వారికున్న శక్తి ని తీసివేయబడి అంటే వారు దేవదూతల స్థితికి తిరిగి వెళ్ళటానికి మరియు మానవ శరీరం లోకి మారకుండా, తిరిగి అదే తప్పు చేయనివ్వకుండా భద్రం చేయబడ్డారని చూడగలము.

## పాపం చేసిన దేవదూతలు అపవిత్రాత్మలుగా పని చేస్తున్నారా లేదా మారారా?

ఈ పడిపోయిన దేవదూతలు ఆ తర్వాత నుండి మానవ శరీరంలోకి రాలేరు కానీ, బలహీనంగా ఉండే మనిషి ఆలోచనలను ఆక్రమించగలరు, ఇలా వారు ఆక్రమిస్తూ, తమను తాము మరణించిన వారి ఆత్మ గా చెప్పుకుంటూ, మాట్లాడుతున్నాయి. ఇప్పుడు మాట్లాడుతున్న అన్నీ అశుద్ధ ఆత్మల పనులు – ఈ పడిపోయిన లేదా పాపం చేసిన దేవదూతలు అని చూడగలము. ఎలా? మన ప్రభువైన యేసుక్రీస్తు మొదటి రాకలో ఈ పడిపోయిన దేవదూతలు అపవిత్రాత్మలుగా మాట్లాడాయని మనం బైబిల్ లో చూడగలము.

## మత్తయి 8 : 28, 29

**28 ఆయన అద్దరినున్న గదరేనీయుల దేశము చేరగా దయ్యములు పట్టిన యిద్దరు మనుష్యులు సమాధులలో నుండి బయలుదేరి ఆయనకు ఎదురుగా వచ్చిరి. వారు మిగుల ఉగ్రులైనందున ఎవడును ఆ మార్గమున వెళ్లలేక పోయెను.**

**29 వారు ఇదిగో దేవుని కుమారుడా, నీతో మాకేమి? కాలము రాకమునుపే మమ్మును బాధించుటకు ఇక్కడికి వచ్చితివా? అని కేకలువేసిరి.**

దయ్యములు పట్టిన ఇద్దరు సమాధుల నుండి బయటకు వచ్చి యేసు ముందుకు వచ్చారు. వారు యేసు తో ఏమి మాట్లాడారు? దయ్యములు పట్టిన ఇద్దరు, **యేసుక్రీస్తు ను దేవుని కుమారుడని పిలవటం మరియు కాలము రాకమునుపే మమ్మును బాధించుటకు వచ్చితివా?** అని అడగటం చూడగలము. ఆ దేశం మొత్తం యేసుక్రీస్తు ను దేవుని కుమారుడిగా ఎవరు అంగీకరించలేదు.

అందుకే ఒకానొక సందర్భంలో, యేసుక్రీస్తు తన శిష్యులతో నన్ను ఎవరని అనుకుంటున్నారని అడిగితే, ఒక పేతురు మాత్రం మీరు జీవం గల దేవుని కుమారుడవు అయిన క్రీస్తు అని చెప్పడం, దానికి యేసుక్రీస్తు – పరలోకం లోని తండ్రి నీకు తెలియపరిస్తే కానీ అది నీకు తెలియదు అని చెప్పాడు. దయ్యములు పట్టిన ఇద్దరు అంటే వారిలో ఈ పడిపోయిన దూతలు పని చేస్తున్నాయి, కాబట్టే వారికి యేసుక్రీస్తు గురించి తెలుసు, అందుకనే దేవుని కుమారుడని పిలవటం. ఇప్పటికీ ఈ పడిపోయిన దూతలు మానవ రూపంలోకి మారలేక, బలహీనమైన మనిషి ఆలోచనలను ఆక్రమించి, చనిపోయిన వారుగా, వేరే వారిలో ప్రవేశించి మాట్లాడుతున్నారు, ఎందుకంటే ఇది పూర్తిగా వీటన్నింటికీ తల అయిన సాతాను/లూసిఫర్ పని.

## ఎందుకు, పాపం చేసిన దేవదూతలు అపవిత్రాత్మలుగా పని చేస్తున్నారు?

ఎందుకంటే ఏదేను తోటలో సాతాను చెప్పిన మొదటి అబద్ధం – చావనే చావరని చెప్పిన దానిని నిజం చేయటానికి, నిరూపించటానికి. ఒకవేళ మనిషి చనిపోయిన, తిరిగి ఆత్మ గా బ్రతికే ఉంటారని చూపటానికి లూసిఫర్, తన తో పాటు ఉన్న ఈ పడిపోయిన దూతలతో మనిషిని వంచిస్తున్నాడు. మరో కొన్ని వచనములను చూద్దాం.

### మార్కు 5 : 7 – 9

7 యేసూ, సర్వోన్నతుడైన దేవునికుమారుడా, నాతో నీకేమి? నన్ను బాధపరచకుమని దేవుని పేరట నీకు ఆనబెట్టుచున్నానని బిగ్గరగా కేకలు వేసెను.

8 ఎందుకనగా ఆయన అపవిత్రాత్మా, యీ మనుష్యుని విడిచి పొమ్మని వానితో చెప్పెను.

9 మరియు ఆయననీ పేరేమని వాని నడుగగా వాడునా పేరు సేన, యేలయనగా మేము అనేకులమని చెప్పి

మాకంటూ న్యాయతీర్పు ఇంకా రాలేదు కదా, ఇప్పుడు వచ్చి బాధపరచకూ అని కేకలు వేయటం. తర్వాత యీ మనుష్యుని విడిచి పొమ్మని చెప్పగా అవి పందులలోకి పంపడం చూడగలము.

### మార్కు 1 : 24 ; 34

24 వాడునజరేయుడవగు యేసూ, మాతో నీకేమి, మమ్ము నశింపజేయుటకు వచ్చితివా? నీవెవడవో నాకు తెలియును; నీవు దేవుని పరిశుద్ధుడవు అని కేకలు వేసెను.

34 ఆయన నానావిధ రోగములచేత పీడింప బడిన అనేకులను

**స్పష్టపరచి, అనేకమైన దయ్యములను వెళ్లగొట్టెను. అవి తన్ను ఎరిగియుండినందున ఆయన ఆ దయ్యములను మాటలాడనియ్యలేదు.**

అనేకమైన దయ్యములను వెళ్లగొట్టెను, వాటి గురించి యేసు కు తెలుసు కాబట్టి, వాటిని మాటలాడనియ్యలేదు. ఎందుకంటే, వాడు అబద్ధాలకోరు మరియు అబద్ధాలకు తండ్రి, వాడు మాట్లాడేటప్పుడు, **యోహాను 8:44** లో చెప్పబడినట్లుగా తన స్వభావంనకు తగినట్లుగానే మాట్లాడుతాడు.

నేడు ప్రజలు ఈ అబద్ధాలకోరును నమ్మి వానితో మాట్లాడుతున్నారు. అలాంటి వారు "నేను దయ్యములను వెళ్ళగొట్టాను" అని చెబుతూ అపవిత్రాత్మలను వెళ్ళగొట్టినట్లు నటిస్తారు. మరో మాటలో చెప్పాలంటే, " మీరు నన్ను (దయ్యములను, సాతానును) వెళ్ళగొట్టినట్లుగానే వెళ్ళగొట్టండి. నేను (దయ్యములు, సాతాను) కూడా పారిపోయేవాడిలా పారిపోతాను" అని చెబుతూ వాడు ప్రజలను మోసం చేస్తున్నాడు. అలాంటి వెళ్ళగొట్టినట్లు చేసే వ్యక్తుల గురించి బైబిల్ చెప్పేది ఏమిటంటే వారు అపవాది సంబంధులు. ఇక్కడ చెప్పబడుతున్న దయ్యములు, పిశాచాలు అనేవి మరేవో కాదు పడిపోయిన దేవదూతలు ఈ భూమి వాతావరణంలో ఉండి ఈ పనులు చేస్తున్నారు. వాస్తవానికి దయ్యములు, పిశాచాలు అనేవి లేవు. ఎందుకంటే దేవుడు అలాంటివి సృష్టించలేదు.

మరి చనిపోయిన వారి స్థితి ఏమిటని అంటే **మానవ ఆత్మ** అనే రానున్న పాఠంలో ధ్యానించబోతాము. వారంతా నిద్రపోతున్నారు. యేసుక్రీస్తు వచ్చినప్పుడు, అతని స్వరం విని అందరూ సమాధులలో నుండి మేల్కొంటారు. బంధించబడిన స్థితిలో ఉన్న సాతాను, బహిరంగంగా

వ్యవహరించలేని విధంగా, మనుష్యుల మనస్సుల ద్వారా ప్రజలను పాడు చేస్తున్నాడు. వాయుమండల అధిపతి యొక్క ఆత్మ స్థితి వారిని అవిధేయత చూపేలా చేస్తుంది.

ఇది కళ్లకు కనిపించని అపవాది యొక్క పనిగా – **ఎఫెసీయులు 2:2**, మరియు ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగ జేసెను – 2 **కొరింథీయులు 4:4** మరియు వారిని అంధకారమైన మనస్సుగల వారిగా, తమ హృదయ కాఠిన్యము వలన, తమ మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు – **ఎఫెసీయులు 4:17,18.** ఈ విధంగా, వాడు ప్రజలను మోసం చేస్తున్నాడు. వాడు, పాపం చేసిన దేవదూతలతో కలిసి ఇప్పుడు ఈ లోకంలో తన ఆధ్యాత్మిక రాజ్యాన్ని కూడా అమలు చేస్తున్నాడు. అదే విషయం లో, నేటికీ ఈ వాయుమండలంలోని దుష్టశక్తులతో మనకు పోరాటాలు ఉన్నాయి అని మన అపొస్తలుడైన పౌలు దీనిని ఎఫెసీయులకు రాసిన పత్రికలో వ్రాసాడు.

**ఎఫెసీయులకు 6 : 11, 12**

**11 మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి.**
**12 ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోక నాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము.**

వాయుమండలంలోని దుష్టశక్తులతో మనకు పోరాటాలు ఉన్నాయి. అవి మనలను తప్పు చేసేలా మరియు చేయడానికి చాలా పనులు చేస్తూనే ఉంటారని చూడగలము.

దేవుని దయను బట్టి, మనము చాలా స్పష్టమైన సత్యాన్ని తెలుసుకున్నాము. **దేవుడు మొదటి ప్రపంచాన్ని ఎందుకు నాశనం చేశాడు? ఎందుకంటే దైవ భక్తి గల సంతానం రావాలని, అందుకోసమే మొదటి ప్రపంచాన్ని నాశనం చేశాడు.** అయితే దేవుడు ఆదామును ఎందుకు సృష్టించాడని మనం మరచిపోకూడదు.

దేవుడు సృష్టించిన అన్ని రోజులు మంచిదని చూచాడు, కానీ ఈ రెండో రోజు (ఆకాశంలో భూమి చుట్టూ నీటి వలయం ను, ఆకాశం క్రింద భూమి మీద నీటిని ఏర్పరచడం) ను మాత్రం అలా దేవుడు ఖచ్చితంగా చూడలేదు మనం పరిశుద్ధ గ్రంధంలో చూడగలము, ఎందుకు చెప్పలేదు? అంటే దాని ద్వారానే జలప్రళయం వస్తుందని మరియు ఆ ప్రపంచం నాశనం అవుతుందనే బదులు కూడా చూసాము.

మరి ఆ తర్వాత ప్రపంచం అయిన, మనం ఉన్న ఈ రెండవ ప్రపంచంలో అయిన దైవ భక్తి గల సంతానం వచ్చిందా లేదా అనేది తర్వాత వచ్చే పాఠంలో చూద్దాం.

**యోహాను 8 : 32**

**అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా**

**యోహాను 17 : 17**

**నీ వాక్యమే సత్యము.**

మనలను సత్యం మాత్రమే అసత్యం నుండి విడుదల చేస్తుంది. ఆ సత్యమే దేవుని పరిశుద్ధ వాక్యం.

దేవుడు మన అందరినీ ఆశీర్వదించును గాక.

ఆమెన్




# పరలోక దేవ మినిస్ట్రీస్



## సమర్పించు

## Free Bible Study (Telugu)

మరింత సమాచారం కోసం సంప్రదించగలరు.

+91 730 53 53 23 5 freebiblestudytelugu@gmail.com